క్లుప్తంగా

రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొంచాడ


కొంచాడ శ్రీనివాస్ కుమార్

చీపురుపల్లి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన కొంచాడ శ్రీనివాసకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. శ్రీనివాస్ కుమార్ పంచాయతీరాజ్ ఈఈగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. అప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ ఆయన్ను రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించింది.

వృత్తి విద్యతో ఉద్యోగావకాశాలు


సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

చీపురుపల్లి: వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.చంద్రశేఖర్ అన్నారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులను శుక్రవారం గరివిడి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల సందర్శనకు తీసుకువెళ్లారు. వృత్తి విద్యాలో నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


ఎస్టీ కమిషన్ సభ్యురాలు రామలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయులు

గంట్యాడ: ఎస్టీల సంక్షేమానికి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కె.రామలక్ష్మి అన్నారు. మండలంలోని తాటిపూడి కాటేజీ వద్ద అనంతగిరి మండలం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శుక్రవారం నిర్వహించిన కార్తీక వనసమారాధనలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాటిపూడి జలాశయం (గొర్రిపాటి అప్పారావు జలాశయం) ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణంతో మనసుకు ఎంతో ప్రశాంతతను ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పి.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కుళాయిల ప్రారంభం


తాగునీటి కుళాయిలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

శృంగవరపుకోట: మండలంలోని వీరనారాయణం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలను ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, తదితరులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలకు మంచినీరు అందించేందుకు కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి వీధికుళాయిలకు తాగునీరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సరోజిని, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్ పురుషోత్తం నాయుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

లేగదూడల పెంపకంపై అవగాహన


లేగదూడల పెంపకందారులకు బహుమతి అందజేస్తున్న పశువైద్యాధికారులు

లక్కవరపుకోట: మండలంలోని లచ్చింపేట గ్రామంలో లేగదూడల పెంపకంపై మల్లివీడు పశువైద్యాధికారి ఎం.తులసి, జిల్లా లైవ్‌స్టాక్ అభివృద్ధి కార్యాలయం ఏడీ ఎస్.దామోదరరావు పాడిరైతులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఈ ఏడాది 4720 పశువులకు గర్భధారణ ఇంజెక్షన్లు చేయగా.. ఇప్పటివరకు 48 ఆడదూడలు జన్మించాయన్నారు. పాడిపశువుల పెంపకంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం లేగదూడల ప్రదర్శన నిర్వహించి రైతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కొత్తవలస ప్రాంతీయ సహాయ సంచాలకులు గంగాధర్, ఎల్.కోట పశు వైద్యాధికారి కె.గాయిత్రీదేవి, స్థానిక ఎంపీటీసీ బి.స్వామినాయుడు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం..


బొండపల్లి: గొట్లాం పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు


గుర్ల: తెట్టంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు


వేపాడ: ధాన్యం కొనుగోలుపై వీఏఏలకు సూచనలు చేస్తున్న ఏఓ యశ్వంతరావు

బొండపల్లి: రైతుభరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు కోరారు. గొట్లాం పీఏసీఎస్‌లో, కనిమెరక ఆర్‌బీకేలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారీల బారినపడి మోసపోకుండా ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది క్వింటాకు రూ.100 వరకు అదనంగా చెల్లిస్తున్నట్లు చెప్పారు. గోనె సంచులు, కళాసీ, రవాణా చార్జీలను సైతం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొడ్డల చిన్నంనాయుడు, కనిమెరక, ఒంపల్లి గ్రామాల సర్పంచ్‌లు సిరిపురం ఆదినారాయణ, లండా నారాయణమ్మ, బటివలస ఎంపీటీసీ తాళ్లపూడి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల తులసీరాం, మండల రాము నాయుడు, ఏఓ పి.వి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

● గుర్ల: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని తెట్టంగి, వల్లాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులకు అండగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో తెట్టంగి సొసైటీ చైర్మన్ రవిబాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు కెంగువ మధుసూదనరావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు పాల్గొన్నారు.

16,361 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తాం..

వేపాడ: మండలంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 16,361 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఏఓ సీబీ యశ్వంతరావు తెలిపారు. స్థానిక ఐకేపీ భవనంలో శుక్రవారం వీఏఏలు, కోఆపరేటివ్ సిబ్బంది, ధాన్యం తరలింపు వాహన యజమానులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 17,222 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా.. ప్రభుత్వం 16,361 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు విక్రయానికి సిద్ధం చేసిన ధాన్యంలో 17శాతం తేమ ఉంచేలా ఆరబెట్టాలని సూచించారు. వర్షాలకు తడిసి రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనలమేరకు కొనుగోలు చేస్తామన్నారు. 20 వేలు గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. సీఎండీటీ రమాదేవీ పాల్గొన్నారు.

ఇంధన పొదుపు ఎంతో అవసరం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు


శృంగవరపుకోట: మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ అధికారులు

చీపురుపల్లి: సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పీవీ కృష్ణాజీ అన్నారు. కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంధనాల వినియోగం పర్యావరణంపై ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. ఇంధనాలు పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు వాటిని భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు. అనంతరం ఇంధన పొదుపుపై విద్యార్థులతో ప్రమాణం చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జ్వాలాముఖి పాల్గొన్నారు.

విద్యుత్‌ను ఆదా చేయండి

శృంగవరపుకోట: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో డీఈఈ బి.వెంకటరావు పర్యవేక్షణలో ఇంధన వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ వినియోగం, ఆదాపై స్వయం సహాయక బృందాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పించారు. 5స్టార్ రేటింగ్ ఉన్న విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలని, అనవసరంగా ఫ్యాన్లు, లైట్లు, ఇతర విద్యుత్ ఉపకరణాలను వినియోగించొద్దని, విద్యుత్‌ను పొదుపు చేయాలని సూచించారు. డీఈఈ బి.వెంకటరావు, ఎస్.కోట, ఎల్.కోట ఏఈలు ఆర్.రవికుమార్, ఐ.కృష్ణ పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల మంజూరు

శృంగవరపుకోట: పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. స్థానిక భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కొత్తూరు, ఎస్.కోట, సీతంపేట గ్రామాలకు చెందిన పది మంది పేద మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్ వై.ప్రసాద్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా 9.6కోట్ల మంది మహిళలకు ఈ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా అందజేశారన్నారు. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాల తనిఖీ

వేపాడ: మండలంలో శింగరాయి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 బాలభాస్కరరావు శుక్రవారం సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకున్నారు. ప్రార్థన అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను పరిశీలించారు. వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల లెసన్స్ ప్లాన్, పాఠశాల రికార్డులు, నాడు-నేడు పనులు, గోరుముద్ద పథకం నిర్వహణ, తదితర అంశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు వండిపెట్టాలని నిర్వాహకులకు సూచించారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జామి: మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం రాత్రి ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ ఆనందబాబు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీస్తు విశ్వాసకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాసరావుతో పాటు జెడ్పీటీసీ గొర్లె సరయును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అల్లు సత్యాజీ, ఫెలోషిప్ ప్రెసిడెంట్ శామ్యూల్, కమిటీ పాస్టర్ కాలేబు, తిమోతి, డేవిడ్, ప్రదీప్ తలగాన, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన


ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

జామి: మండలంలో ఆర్.బీ.పురం గ్రామంలో ఓటర్ల జాబితాను నియోజకవర్గం ప్రత్యేకఅధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు ప్రక్రియపై ఆరా తీశారు. గ్రామంలో 2శాతం ఓట్లు మాత్రమే వివిధ కారణాలతో తొలగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: అనారోగ్యంతో చితికిపోయిన నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపద్బాంధువులా ఆదుకుంటోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రాజుపాత్రునిపాలెం గ్రామానికి చెందిన పట్నాన మణికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.50 వేలు చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారుకు అందజేశారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు వందలాది మందికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థికసాయం అందించామన్నారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

వేపాడ: అగ్నిప్రమాదంలో పశువుల పాకలు, గడ్డివాములు దగ్ధమైన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. దబ్బిరాజుపేటలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పశువుల పాకలు, గడ్డివాములు కోల్పోయిన బాధితులను శుక్రవారం ఆయన పరామర్శించారు. బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు బాధితులకు రూ.7 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ


గజపతినగరం: గజపతినగరం పంచాయతీకి 4,600 చెత్త సేకరణ బుట్టలు వచ్చాయని, ప్రతి ఇంటికి రెండు బుట్టలు చొప్పున పంపిణీ చేస్తున్నామని స్థానిక సర్పంచ్ నరవ కొండమ్మ అన్నారు. గ్రామస్తులకు శుక్రవారం చెత్తబుట్టలు పంపిణీ చేశారు. ఇంట్లోని తడి, పొడి చెత్తను వేరువేరుగా ఈ బుట్టల్లో వేసి చెత్త సేకరణ కోసం వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని సూచించారు. సేకరించిన చెత్తను వర్మీకంపోస్టుగా మార్చడం జరుగుతుందన్నారు. వైస్ సర్పంచ్ కర్రి రామునాయుడు, పంచాయతీ సెక్రటరీ ఎం.రమణ, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు కర్రి నానాజీ, బూర్లి కృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను తెరుస్తున్న అధికారులు


అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరుస్తున్న ప్రభుత్వ శాఖల ఉద్యోగులు

శృంగవరపుకోట: అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెతో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలను అధికారులు దగ్గరుండి తెరిపిస్తున్నారు. ఎస్.కోట మండలంలో 105 కేంద్రాలకు గాను శుక్రవారం నాడు 75 కేంద్రాలను తెరిపించినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఉమ తెలిపారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎంఎస్‌కేలు, వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి కార్యకర్తల నుంచి రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శనివారం అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు చేపడతామన్నారు.

మహానుభావుల త్యాగాలు మరువలేనివి


గజపతినగరం: సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాముల త్యాగాలను గుర్తుచేసుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ


బొండపల్లి: పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్


చీపురుపల్లి రూరల్: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు


కొత్తవలస: భారతరత్నం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

మహానుభావుల త్యాగాలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. శుక్రజువారం సర్దార్ వల్లభాయ్ పటేల్, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని గుర్తుచేసుకున్నారు. వారి త్యాగాలను వృథా చేయొద్దని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడచుకోవాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్

పేదలకు అండగా ప్రభుత్వం

● ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: పేదల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని భర్తాపురం ఎస్టీ కాలనీలో శుక్రవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు ఇదేవిధంగా కొనసాగాలంటే మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని, మీరంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మోసానికి కేరాఫ్ అడ్రస్ అయిన చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జ్ వాకాడ సతీష్, మాజీ జెడ్పీటీసీ సుకురు రామలక్ష్మి, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, కేత వీరన్న, అప్పలసత్యం, సరిపల్లి గణేష్, మజ్జి శేఖర్, రంది అనంత్, ఆవాల కృష్ణ, కాండ్రేగుల నర్సింగరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రామోజీ క్షమాపణలు చెప్పాలి

● ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా పేద విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు అందిస్తుంటే దానిపై ఈనాడు పత్రికలో విషపు రాతలు రాయడంపై ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మండిపడ్డారు. కుల దురహంకారం, కడుపుమంటతో ప్రభుత్వంపై తప్పుడు రాతలు రాసిన రామోజీరావు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అర్థన్నపాలెం సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరతో సమావేశమై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు కార్పొరేట్ స్థాయికి మించి విద్యను అందించాలనే ఉద్దేశంతో బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. దీనిపై రామోజీరావు తన పచ్చ పత్రికలో నిత్యం విషం చిమ్ముతూ కథనాలు రాయడం వారిని అవమానించడమే అన్నారు. ట్యాబ్‌లు ఇవ్వడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ వీడియోలు, పోర్న్ వీడియోలు చూస్తున్నారని అశుద్ధమైన రాతలు రాయడం దారుణమన్నారు. పెత్తందారుల పిల్లలు అడ్వాన్స్‌డ్ ల్యాప్‌టాప్‌లు, ఐపాడ్‌లు, ట్యాబ్‌లు ఉపయోగించి చదువుకోవచ్చు.. కానీ పేదల పిల్లలు చదువుకో కూడదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు కథనాలు రాయడం మానుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పార్టీ మండడల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగన్


ఎస్.కోట: తిమిడిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు


వేపాడ: అరిగిపాలెంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


గుర్ల: వల్లాపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, పార్టీ నాయకులు


గంట్యాడ: వసంత గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి


కొత్తవలస: ముసిరాం సచివాలయం వద్ద అధికారులతో కలిసి సంక్షేమ పథకాల డాష్‌బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలన్నా.. పేదలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా.. మన పిల్లల భవిష్యత్ బాగుండాలన్నా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట మండలం తిమిడి గ్రామంలో, వేపాడ మండలం అరిగిపాలెం గ్రామంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. అదేవిధంగా గుర్ల, గంట్యాడ మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు.


– సాక్షి నెట్‌వర్క్

సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు

శృంగవరపుకోట: దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యల సాధన కోసం సమ్మెకు వెళ్తున్నట్టు సమగ్రశిక్ష ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కేంద్రంలో ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, బకాయిలు చెల్లింపు వంటి తమ సమస్యల సాధన కోసం డిసెంబర్ 20వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నామని, 16వ తేదీ నుంచి పెన్‌డౌన్ చేస్తున్నట్టు తెలిపారు.

స్త్రీనిధి రుణాల రికవరీ వేగవంతం చేయండి

● డీఆర్‌డీఏ పీడీ కళ్యాణచక్రవర్తి


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కళ్యాణచక్రవర్తి

బొండపల్లి: స్త్రీనిధి రుణాలు తీసుకొని దీర్ఘకాలంగా డబ్బులు చెల్లించని వారి నుంచి రుణాలను రికవరీ చేయాలని డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కళ్యాణ చక్రవర్తి సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం దత్తిరాజేరు, బొండపల్లి మండలాల వెలుగు గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు, బుక్ కీపర్లు, బ్యాంకు మిత్రలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దీర్ఘకాలంగా రుణాలు తిరిగి చెల్లించనివారిని గుర్తించి వారితో డబ్బులు కట్టించాలని సూచించారు. తినుబండారు యూనిట్లు ఏర్పాటుకు 35 శాతం రాయితీపై రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీ సావిత్రి, వెలుగు ఫైనాన్స్ డీపీఎం వి.లక్ష్మీనాయుడు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్, స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు, బొండపల్లి ఏపీఎం కె.సూలోచనాదేవి తదితరులు పాల్గొన్నారు.